

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 10, మే 2025 పేజీలు - 8


## యాదాద్రి ఆలయంలో

# నృసింహ జయంతి మహోత్సవములు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ ద్వాదశి శుక్రవారం నుండి వైశాఖ శుద్ధ చతుర్దశి ఆదివారం వరకు మూడు రోజులు శ్రీ నృసింహ జయంతి మహోత్సవములు దివి 9-5- 2025 నుండి 11-5-2025 వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుచున్నవి. శుక్రవారం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్య ఆరాధనలు అనంతరం నృసింహ జయంతి మహోత్సవంలో భాగంగా ఉదయము స్వస్తి వాచనము, విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనము అర్చకులు నిర్వహించినారు. అనంతరము లక్ష కుంకుమార్చన నిర్వహించబడినది. తదుపరి శ్రీ స్వామి వారిని తిరువెంకటపతిగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, వేద పండితులు అర్చకులు పారాయనీకులు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా ఆలయ మాడ వీధులలో ఊరేగించినారు. ఇట్టి శ్రీ నృసింహ జయంతి మహోత్సవములలో భాగంగా ప్రస్తుతం పాకిస్తాన్తో జరుగుచున్న యుద్ధంలో భారతదేశానికి విజయము లభించాలని అలాగే ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలియజేస్తూ ప్రత్యేక సంకల్పంతో జయంతి ఉత్సవములు ప్రారంభించబడినవి. ఈ సందర్భంగా శుక్రవారం అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి శివాలయంలో నిర్వహించిన చండీ హవనములో కూడా ప్రత్యేక సంకల్పముతో హవనము నిర్వహించబడినవి. ఈ వేడుకలలో ఆలయ ఈవో ఎస్.వెంకటరావు, సహాయ కార్యనిర్వాహణాధికారులు పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

# లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

## - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ.10,000లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా భూమి, రికార్డుల కార్యాలయం, కలెక్టరేట్, యదాద్రి భువనగిరి జిల్లా సెల్ నెంబర్లు 9177773713: 9640043847 లకు సంప్రదించాలని సూచించారు.

# టీయుడబ్ల్యూజే (హెచ్-143) మండల కార్యవర్గం ఎన్నిక

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం టీయుడబ్ల్యూజే (హెచ్-143) నూతన కార్యవర్గమును శుక్రవారం జరిగిన ఆసంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిట్యాల మండల అధ్యక్షుడుగా కారంపూరి మధు (హెచ్ఎంటీవీ), ఉపాధ్యక్షుడుగా బొడిగె విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వాస రామ్మోహన్, కోశాధికారిగా చెన్నోజు చంద్రశేఖర్, కార్యదర్శిగా అంతటి శ్రీనులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి పరిశీలకులుగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు మూడ వేణు, చిర్రబోయిన మల్లేష్,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము యాదగిరి వ్యవహరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు యూనియన్ బలోపేతానికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పాల్గొన్న ప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జిట్టా నరేష్, కొల్లోజు శ్రీకాంత్, మెండె వెంకన్న, రేగొండ వేణుమాధవ్, గుండ్లపల్లి వెంకన్న, చెరుపల్లి శ్రీనివాస్, మూడ వెంకటాద్రి, కాలిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# మిస్ వరల్డ్‌ల పర్యటనకు ఘనంగా స్వాగతించేలా ఏర్పాట్లు


## - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈనెల 15వ తేదీ సాయంత్రం ప్రపంచ సుందరి మణులు పోచంపల్లి చేనేత వస్త్ర పరిశ్రమ మ్యూజియంను తిలకించేందుకు పర్యటించనున్న నేపథ్యం లో రాష్ట్ర సంచాలకులు డాక్టర్ లక్ష్మి ఐఏఎస్‌తో డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ హను మంతరావు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందినందున, సంస్కృతి సంప్రదా యాలతో మ్యూజియంను పచ్చదనంతో, పూలమొక్కలతో అందంగా తీర్చిదిద్దుతామన్నారు. మ్యూజియంలో చూపరు లను ఆకర్షించేలా చేనేత వస్త్రాల అందమైన ఫోటోలు ఏర్పాటు చేస్తామన్నారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పుణికి పుచ్చుకున్న చేనేత వస్త్ర పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ చురగొంటున్న తరుణంలో భూదాన్ పోచంపల్లి చేనేత పరిశ్రమ ఇకపై మరింతగా విశ్వ వ్యాప్తం కానున్నదని, విశ్వసుందరి లను సాదరంగా ఆహ్వానించేందుకు అందుకు తగినట్లుగా మర్యాదగా హుందాగా ప్రవర్తించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముందుగా కోలాటంతో స్వాగతం పలుకుతామన్నారు. అనంతరం వివిధ స్టాల్స్ తో ఇక్కత్ ప్రాముఖ్యతను వివరిస్తూ సింగిల్ ఇక్కత్, డబల్ ఇక్కత్‌లను తెలియజేస్తామని వారు కూడా వీక్షించనున్నట్లు తెలిపారు. అంతకుముందు సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పోచంపల్లి మున్సిపాలిటీ పట్టణాన్ని సుందరంగా తీర్చిద్దాలని, చెత్త చెదారం తొలగించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. అహ్లాదం ఉట్టిపడేలా స్వాగత ద్వారంగా పోచంపల్లి నిలవాలని, సంప్రదాయ సిద్ధమైన ఆర్చీలతో, రంగవల్లులతో, ముగ్గులతో, స్వాగత తోరణాలతో పట్టణం అందంగా, విద్యుత్ దీపాలంకరణ చేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ, ఫైర్ స్టేషన్, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని పోచంపల్లిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి విస్తృత వైద్య సేవలందించాలన్నారు. మున్సిపల్ అధికారులు ఎల్లవేళలా అందు బాటులో ఉండాలని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని తెలిపారు. పోలీస్ శాఖ అధికారులు భద్రత దృష్టిలో ఉంచుకొని బందోబస్తు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, టూరిజం కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, చౌటుప్పల ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఏసీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి

# సబ్ జూనియర్ నెట్ బాల్ సెలక్షన్స్




నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ నెట్ బాల్ సెలక్షన్స్ ఈరోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఓబిసి నాయకులు ఉంగరాల శ్రీనివాస్ పాల్గొని సెయింట్ జోసెఫ్ అఫ్ హైస్కూల్ హెచ్‌ఎం సిస్టర్ లలితతో కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ సెలక్షన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె కిరణ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన నెట్ బాల్ సెలక్షన్స్‌కు 80 మంది క్రీడాకారులు హాజరుకాగా వారిలో నుంచి అండర్ 16 బాలికల విభాగంలో జే.సుష్లవి రాజ్, ఎండి సభానూర్, బి.కీర్తన, బి.మహేశ్వరి, ఎస్కే రిజ్వానా, బి.కరుణ, ఎస్.కె మహేక్, జె దీక్షిత, ఆర్ సింధు, ఏ ఐశ్వర్య, సింధు, పూజ బాలుర విభాగంలో పృధ్వీరాజ్, వెంకట సాయి, నిఖిలేష్, నజీ ర్ ,మధు, చైతన్య, సత్యసాయి, కళ్యాణ్, సాత్విక్, కమల్ తేజ్, కృష్ణ, బాలు నల్లగొండ జిల్లా స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ కు సెలెక్ట్ అయ్యారని, సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఈ నెల 16, 17, 18 తేదీలలో జనగాం జిల్లా బతుకమ్మ కుంట క్రీడా మైదానంలో జరిగే స్టేట్ లెవెల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారని ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె.కిరణ్ కుమార్ తెలిపారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగారం మేజర్ న్యూస్ ః నాగారం మండలంలో గల 33/11 కెవి నాగారం, ఫణిగిరి సబ్ స్టేషన్ల నందు అత్యవసర విద్యుత్ మరమ్మత్తులు జరుగుతున్నందున శనివారం ఉదయం 8 నుండి 11 గంటల వరకు వీటి పరిధిలోని నాగారం, వర్ధమానుకోట, డి.కొత్తపల్లి, నర్సింహులగూడెం, మాచిరెడ్డిపల్లి, ఈటూర్, ఫణిగిరి, మామిడిపల్లి, అనంతారం, మాలిపురం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడును. దయచేసి వినియోగదారులు సహకరించగలరని ఏఈ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బునాదిగాని కాల్వ పనులను పునః ప్రారంభించి పూర్తి చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : బునాదిగాని కాలువ పనులను త్వరగా పున ప్రారంభించి పూర్తి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడు చేడే ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బీబీనగర్ మండలం ముక్త అనంతరం నుంచి బీబీనగర్, భువనగిరి, వలిగొండ, మోటకొండూర్, ఆత్మకూర్ (ఎం), మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు సాగునీరు అందించాలని 2005లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన బునాది గాని కాలువను ప్రభుత్వాలు మారినా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. అనేక పార్టీలు అనేక ఉద్యమాల అనంతరం ఈ కాల్వను పూర్తి చేసేందుకు రూ 267 కోట్లను మంజూరు చేసిందని, టెండర్లు పూర్తి అన్నారు కానీ, పనులు ప్రారంభించడంలో తాశ్చర్యం జరుగుతుందన్నారు. సుమారు 5000 ఎకరాలకు నీరందించే ఈ కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలి

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ కేంద్రం అయిన మునుగోడులో ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోడ్డు విస్తరణ పనులు జరగడం లేదని ఆరోపించారు. ఇప్పటికీ ఏం మాత్రం సాగడం లేదన్నారు. ఆరు, ఏడు నెలల క్రితం ప్రారంభించిన పనులు ముందుకు సాగడం లేదన్నారు. రోడ్ విస్తరణ కోసం మండల ప్రజలు ఎంతో మంది ఎదురుచూస్తున్నారన్నారు. కానీ పనులు మాత్రం ఎందుకు జరుగడం లేదో అర్థం కావడం లేదనీ వాపోయారు.వచ్చేది వర్షాకాలంలో పనులు ఏమాత్రం జరుగవు అని, ఇకనైనా వెంటనే పన్నులు ప్రారంభించాలని కోరారు.

# సోలిపురం బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : సోలిపురం గ్రామానికి చెందిన హైలెవెల్ బ్రిడ్జి టెండర్లు పూర్తి చేసి వేసవికాలం లోపు నిర్మాణం పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రాత్రి సోలిపురంలో జరిగిన సిపిఐ గ్రామ శాఖ మహాసభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సరైన రోడ్డు మార్గం బ్రిడ్జి లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మునుగోడు 5 కిలోమీటర్లు దూరం ఉన్నందున నిత్యం ప్రభుత్వ కార్యాలయంలో పనులు వ్యక్తిగత పనులను నిమిత్తం మునుగోడు కు రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి మంజూరు చేసినందుకు సంతోషిస్తున్నాం అన్నారు. బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి చాపల శీను మాట్లాడు తూ గ్రామంలో పార్టీ నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త తమవంతు కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించి సత్తా చాటాలన్నారు. మహాసభకు ముందు పార్టీ పతాకాన్ని ఎగరవేసి అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా నకరికంటి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా ఇరిగి లింగస్వామి, నకరికంటి కాసిం, మరి పెల్లి రాజయ్య, లింగయ్య, ఇరిగి యాదయ్య, స్వామి, అజయ్‌లు ఎన్నికయ్యారు.

# నేడు ఉగాది పురస్కారాలు ప్రధానం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : నిస్వార్థంగా, స్వచ్ఛంధ సేవలతో పలు రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న "మోత్కూరు సేవా నేస్తాలకు" నేడు ఈ ఏడాది ఉగాది పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు మోత్కూరు విజయ లక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మోత్కూరి బ్రహ్మాచారి శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రంగాల్లో సేవలు అందిస్తున్న 30 మంది మోత్కూరు నేస్తాలకు ఉగాది పురస్కారాలు ప్రముఖుల చేతుల మీదుగా అందించనున్నట్లు తెలిపారు. స్థానిక ఆర్య వైశ్య భవన్‌లో ఉదయం 10.24 గంటలకు ఈ అవార్డుల మహోత్సవం మొదలవుతుందని తెలిపారు. ప్రముఖ కవి, స్పెషల్ గ్రెడ్ డిప్యూటీ కలెక్టర్ శాసన మండలి డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి చేతుల మీదుగా అవార్డుల ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

- సభలు సమీక్షలతోనే కాలయాపన...అభివృద్ధి ఎక్కడ...?
- అద్దె చెల్లించక గత్యంతరం లేకనే క్యాంప్ కార్యాలయంలోకి
- 16 నెలలు గడిచిన అభివృద్ధి శూన్యం
- ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడ
- ఏ గ్రామానికి వెళ్ళినా బిఆర్ఎస్ అభివృద్ధి కనిపిస్తుంది



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజవర్గం మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదనీ ఖబర్దార్ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు విమర్శించే అర్హత లేదని తేల్చి చెప్పారు.మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డినీ కాంగ్రెస్ నాయకులు విమర్శలు సబబు కాదన్నారు. వ్యక్తి గత క్యాంపు కార్యాలయంలో పెట్టీ సభలు సమావేశాలు పెట్టీ, ఇప్పుడు ఆధునీకరణ పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.అద్దె చెల్లించకలేకనే గత్యంతరం లేక ఆధునీకరణ పేరుతో అధికారిక క్యాంప్ కార్యాలయం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని విమర్శించారు.క్యాంప్ కార్యాలయంలో అడుగు పెట్టమని శపథం చేసిన ఎమ్మెల్యే మళ్ళీ అందులోకి వెళ్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు.వాస్తు నెపంతో కొన్ని మరమ్మతులు చేసి దానికి మొత్తం నేనే నిర్మించనాని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపనలకే పరిమితం అయ్యారన్నారు.తెలంగాం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 16 నెలలు గడిచి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వడం ఎలా ఉందంటే తినే కంచంలో మనమే మన్ను పోసుకున్నట్లు అయ్యిందినీ వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన బస్సుల్లో అక్క చెల్లెలు కొట్టుకునే పరిస్థితి దాపురించిందన్నారు. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా నేడు వెలవెలబోతోందని అవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు వెళ్ళి సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని మాయమాటలు చెప్పిన ఎమ్మెల్యే ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. మునుగోడు నియోజవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళినా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి కనపడుందని అన్నారు.దీనికి ఏ గ్రామంలో నైనా చర్చకు సిద్ధం అని సవాలు విసిరారు. ఈ విలేకర్ల సమావేశంలోఈ విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్, సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ జంగిలి సాంబయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ధోటి కరుణాకర్, యువ నాయకులు ఐతగోని విజయ్, బండారు శ్రీనివాస్, గుర్రాల సురేష్, బోయపర్తి సురేందర్, పందుల రాజేష్‌లు పాల్గొన్నారు.

### వికలాంగుల హక్కుల సమస్యలు పరిష్కారం కోసం

# కలెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి

## ఎన్.పి.ఆర్.డి.జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

## 16, 17న ధర్నా, ముట్టడి కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం యాదగిరి గుట్ట మండల కేంద్రంలోని పాత బస్టాండు చౌరస్తాలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి మండల టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16, 17 తేదీల్లో జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ముట్టడి విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.పి. ఆర్.డి. జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంత్యోదయా రేషన్ కార్డ్స్ ఇచ్చి అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి దాంట్లో కూడా వికలాంగులకు స్పెషల్ కోటలో వికలాంగులకు ఇండ్లు కూడా మంజూరు చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా 2010 నుండి పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూడిఐడి కార్డు పంపిణీ చేయాలని స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని, అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించాలి. రోజుకు 600 ఇవ్వాలని కూడా డిమాండ్ చేయడం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కూడా ఎన్‌పిఆర్‌డిగా డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా ఈనెల 16, 17 తేదీల్లో జరగబోయే ధర్నాకు అనేకమంది వికలాంగులు వచ్చి తమ ఆవేదనని చెప్పుకోవాలను కూడా మండల వికలాంగులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి జిల్లా కమిటీ సభ్యులు మెరుగు బాబు, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి సిక నరసింహ, నాయకులు రంగ సంతోష్, యాదగిరిగుట్ట పట్టణ నాయకులు బానోతు హరి, టౌన్ నాయకులు పల్ల విజయ్ కుమార్, రుద్ర భూమి రాణి ఎస్ జంగారెడ్డి తదితరు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : ఈనెల 21న దేశవ్యాప్తంగా జరగనున్న కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోదాడ ఐక్య కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఐక్య కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, బిఆర్ఎస్ కెవిల ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు కే.శ్రీనివాస్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, ఐఎఫ్టియు నాయకులు ఒక్క వంతుల నరసింహారావు, బి ఆర్ కె వి నాయకులు షేక్ నయీమ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ దేశ జనాభాలో సగం పైగా ఉన్న కార్మిక లోకానికి కేంద్రంలోనరేంద్ర మోడీ ప్రభుత్వం చట్ట సవరణ పేరుతో పెట్టుబడి వర్గానికి అనుకూలంగా వత్తాసు పలుకుతూ వారు కనుసన్నల్లో ప్రభుత్వాలు నడుపుతూ కార్మిక చట్టాలను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వంపై నిరసనగా ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టినట్టు తెలిపారు. సమ్మెలో కార్మిక అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ వాసవి యూత్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండు వేసవిలో బాటసారులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు మునుముందు మరిన్ని కొనసాగించాలని తెలిపారు. దాతలుగా ముందుకు వచ్చిన ఓరుగంటి ధనలక్ష్మి నారాయణ డైమండ్స్ జ్యువెలరీస్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన దివ్యాంగురాలుకి వీల్ చైర్ అందజేసిన కట్టెబోయిన అనిల్ కుమార్



హాలియా, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని గట్టుమీదతండ లో దివ్యాంగురాలైన అంగోతు సుశీల రెండు కాళ్ళు సహకరించకపోవడం వలన రెండు కర్రల సహాయంతో నడుస్తున్న విషయాన్ని తెలుసుకొని ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఆ తండకి వెళ్ళి స్వయంగా తన చేతుల మీదుగా దివ్యాంగురాలుకి వీల్ చైర్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఎ.కె.ఫౌండేషన్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో విన్నుత్న కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, ముఖ్యంగా దివ్యాంగులకి వీల్ చైర్ పంపిణీ కార్యక్రమంతోపాటు విద్య, ఉపాధి వంటి వాటిపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆట పాటలతో స్వాగతం తెలిపి ఎలాంటి పదవులు లేకున్న నిరంతరం పేద ప్రజలకి సేవలు అందజేస్తున్న అనిల్ కుమార్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ నాయక్, హరి నాయక్, తిమ్మాపూరం మాజీ ఉప సర్పంచ్ తుమ్మరగోటి రమేష్,సాయి నాయక్, చందు నాయక్, సేవా నాయక్, ఎ.ఇ.నరేష్ నాయక్, మన్నెం కోటి, రావుల రాము యాదవ్, మేకల శివ యాదవ్, గంగుల అంజి యాదవ్, శేఖర్ గౌడ్, పోలేపల్లి శివ, ప్రజా ప్రతినిధులు, మహిళ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా డిసిసిబి మాజీ చైర్మన్

# గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రధాన రహదారి వెంట బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, వైకుంఠ ద్వారం చెంత కేక్ కటింగ్ చేశారు. మాజీ డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి పలువురుకార్యకర్తలు, నేతలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. మొదటగా బాణాసంచా కాలుస్తూ అభిమానులు, కార్యకర్తలు వైకుంఠ ద్వారం నుండి లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనపై వినూత్న ప్రచారం

చిట్యాల, మేజర్‌న్యూస్ : మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కల్పిస్తూ వినూత్న ప్రచారం నిర్వహిస్తున్న సూర్యాపేట జిల్లాకు చెందిన ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేశ్వరరావుకు కరపత్రం అందజేసి మాదకద్రవ్యాల నిర్మూలన పై తనవంతు కృషి చేయాలని కోరారు.



# కళ్యాణ లక్ష్మీ చెక్కు అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పెద్దబోయిన యాదమ్మ కూతురికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును శుక్రవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనేటి కృష్ణ, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల వివాహం కోసం వారి కుటుంబ సభ్యులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం కింద 1,00 116, రూపాయలు అందజేస్తుందని దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇన్చార్జి పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, రూపని యాదయ్య, బోయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరుల ఆశీర్వదించిన మల్లయ్య యాదవ్



మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లాల్ తండా గ్రామానికి చెందిన సర్పంచ్ బానోతు ఉమారాణి వెంకన్న కుమార్తె వివాహ మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీలు ఆర్ లింగారెడ్డి, ఝూన్సీ శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు పలుసు మల్సూరు, ఆయా గ్రామాల సర్పంచులు పొనుగోటి నరసింహారావు, కోటేష్, ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః ఆపరేషన్ సింధూర్ 2.0లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైనికుల మనోబలాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండ ల కేంద్రంలోని శ్రీఉమామహేశ్వర ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు నార్ల మహేష్‌శర్మ భారత సైనికుల సంక్షేమవం కోసం శాంతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మన దేశ సైనికులు ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా దేశం కోసం ధైర్యంగా పోరాడుతారని, వారి పోరాటం వలనే మనం సురక్షితంగా జీవించగలుగుతున్నామని అన్నారు. సైనికుల మనోధైర్యాన్ని బలపరిచే ఉద్దేశంతో ఈ పూజలు నిర్వహించామని, ఇది ఒక్క మతపరమైనది కాదని సమైక్య జాతీయ కర్తవ్యంగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రె స్ గ్రామశాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి, నాయకులు కారింగుల హుస్సేన్, రమేష్‌రెడ్డి, వీరస్వామి, రామిరెడ్డి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# భూమి లేని నిరుపేదలకు ఉపాధి చూపించాలి



నాగారం మేజర్ న్యూస్ః ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు మరియు బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు శుక్రవారం నాగారం మండలంలో ఉన్నటువంటి అసైన్డ్, ఇనాం, పంచరాయి భూములను భూభారతి చట్టం ద్వారా పేదవాళ్లకు పట్టాలు చేసి వారికి ఉపాధి కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ తరఫున ఎమ్మార్వో బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు విజయరామరాజు, నిరంజన్ యాదవ్, రావుల వినయ్ పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామశాఖ అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కాల్వ వెంకటేశ్వర్లను జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్ నియమిస్తూ శుక్రవారం బీసీ భవన్‌లో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని గ్రామ స్థాయిలో బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు ప్రభుత్వం నుండి అందవలసిన వాటాను సాధించేందుకు బీసీలంతా ఏకతాటిపై నడవాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ ఉద్యమంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని దానిలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ యువత కమిటీ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహాచారి, కర్నే కృష్ణ, ఓరుగంటి మధు, శెట్టి శ్రీనివాస్, క్రాంతి,బాలు,పారేపల్లి నరసింహారావు,తంగేళ్లపల్లి చారి పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పట్టణంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల కోసం నిమ్మల పాండురంగారావు ఆర్థిక సహకారంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆటల ద్వారా శారీరక ధృడత్వంతో పాటు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో చల్లా ప్రభాకర్‌రెడ్డి,బట్టు మధు, సత్యనారాయణరెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి,షేక్ యూసూఫ్, బసవ కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను,కీత కనకయ్య, ఉపాధ్యాయులు యాదగిరి, బాలు, నగేష్ పాల్గొన్నారు.




# పోలీసుల దాడులను జర్నలిస్టుల నిరసన ర్యాలీ




మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసుల దాడులను ఖండిస్తూ పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సూపరిండెంట్ శ్రీనివాస్‌శర్మకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారిధిగా పనిచేసే మీడియా పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించడం అప్రజాస్వామికమన్నారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విజయవాడలోని సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు తనిఖీలు జరపడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం ఇది పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడిఅని ఆరోపించారు. పత్రికల్లో వచ్చే వార్తల పట్ల ప్రభుత్వాలు స్పందించాలన్నారు. సమస్య ఏదైనా ఉంటే సరిచేయాలి అంతేకానీ తమకు వ్యతిరేకంగా కథనాలు రాస్తారా అంటూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అన్నారు. నిరసన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

## – ఆర్డీవో శ్రీనివాసులు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం ప్రభుత్వం తీసుకవచ్చినట్లు ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా మండలాన్ని ఎంపిక చేసిన నేపథ్యంలో శుక్రవారం మండలంలోని సర్వారం, పొనుగోడు గ్రామాలలో నిర్వహిస్తున్న భూభారతి రెవిన్యూ సదస్సులను ఆయన పరిశీలించారు. రైతుల భూ సమస్యలపై ఆధారాలతో సహా వివరిస్తూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఐదవరోజు రెవిన్యూ సదస్సులో పొనుగోడులో 321, సర్వారంలో 118 దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఏవో రాజేందర్, తహసీల్దార్ బండ కవిత, డిటీ స్రవంతి,తబ్రేజ్,ఆర్ఐలు ప్రవీణ్, రాంబాబు, జాన్‌కాన్, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి చత్రునాయక్ కోరారు. శుక్రవారం సమ్మర్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సమ్మర్ క్యాంపులో క్యారమ్,చెస్, స్కిప్పింగ్, వాలీబాల్, డ్యాన్స్, యోగ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ధనమ్మ, అంబేద్కర్, బాబు, సీఆర్పీలు రామకృష్ణ, అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు,రాములు, ఉమా, విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఏఎస్ఐ రాములునాయక్‌కు సన్మానం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః స్థానిక పోలీస్టేషన్ నుండి నేరేడుచర్ల పోలీస్టేషన్‌కు బదిలీ అయిన ఏఎస్ఐ బి. రాములునాయక్‌ను ఎస్ఐ చలికంటి నరేష్ శుక్రవారం శాలువాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మన ఊరి పిల్లల్ని మనబడిలోనే చేర్పించండి

## - పియంశ్రీ పలివేల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు

## - బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలిలతో ప్రత్యేక సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మన ఊరి పిల్లల్ని మనబడిలోనే చేర్పించండి అని పియంశ్రీ పలివేల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు తల్లితండ్రులను కోరారు. శుక్రవారం మండలంలోని పలివెలలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధి హామీ కార్మికుల దగ్గరకి వెళ్ళి వినూత్న ప్రచారం నిర్వహించారు. ముందుస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించండి ప్రైవేట్ పాఠశాలల ఫీజులు భారం తగ్గించండి అనే నినాదంతో పలివెల గ్రామ శివారులో చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికుల దగ్గరకు వెళ్లి కోరారు. మీ పిల్లల్ని మన ఊరు బడిలోనే చేర్పించాలని మన ఊరి బడిలో అనేక సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఉచితమైన నాణ్యమైన విద్యను మేము బోధిస్తామని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రతి సబ్జెక్టుకు ఇద్దరు ఉన్నారని డిజిటల్ బోధన, కంప్యూటర్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు ఉచితంగా షూస్, ఐడి కార్డు, అందజేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలను క్రమశిక్షణతో నడుపుతామన్నారు. ఇంగ్లీష్ మీడియంలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఉచితంగా బోధిస్తున్నామ న్నారు. గ్రామస్తులంతా ప్రైవేట్ పాఠశాల పంపించకుండా మన ఊరి బడిలోనే మీ పిల్లలు చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సమ్మర్ క్యాంపును మన పాఠశాలలో నిర్వహిస్తున్నామని వేసవి సెలవులు అయినప్పటికీ ఉపాధ్యాయులు పెరిక నరసింహ, ఉయ్యాల యాదయ్య, కాటేపల్లి లక్ష్మీ నరసయ్య, గేర నరసింహ అనే ఉపాధ్యాయులు ప్రతి రోజుకు ఇద్దరు చొప్పున పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు, గణితం, ఫిజిక్స్ మొదలైన వాటిలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామనీ తెలిపారు. గ్రామస్తులంతా ఒకటై ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా కట్టడి చేయాలనీ కోరారు. అదే విధంగా విద్యార్థులను సత్ప్రవర్తనలో నడిపించడానికి పాఠశాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేశామని, పాఠశాలలో దాదాపు 30 కంప్యూటర్లు ఉన్నాయని, విద్యార్థులకు కంప్యూటర్ విద్య కూడా తప్పనిసరిగా నేర్పుతామని ప్రధానమంత్రి స్కీమ్‌లో భాగంగా చారిత్రక ప్రదేశాలను చూపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రఫీ, పెరిక నరసింహ, యాదయ్య, గేర నరసింహ, వెంకన్న రాఘవేంద్ర, అంజయ్య, విద్యార్థులు శ్రీజ, ఉమ,శృతి, బాలాజీ, పాల్గొన్నారు.

# వ్యవసాయ డొంక బాటను ఆక్రమించారని తాసిల్దార్‌కి వినతి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : వ్యవసాయ భూములకు వెళ్లే డొంక బాటను ఆక్రమించారని పిఎసిఎస్ డైరెక్టర్ పగడాల లింగయ్య ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం తాసిల్దార్ బక్క శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని వట్టిపల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 280లో తాతలనాటి నుండి వ్యవసాయానికి వెళ్లే డొంక బాట ఉన్నదని వ్యవసాయ భూములకు వెళ్లకుండా కళ్ళు వెంకట్ రెడ్డి తండ్రి, పాల్వాయి అనిల్ కుమార్ రెడ్డి వీరు ఇద్దరూ ఆక్రమించినట్లు రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు. కళ్ళు వెంకట్ రెడ్డి డొంక భూమిని కమర్షియల్ చేసి తన ఆధీనంలో ఉంచుకున్నాడని పాల్వాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి డొంక భూమిని తన వ్యవసాయ భూమిలో కలుపుకున్నాడని రైతులు ఆరోపించారు. ఈ డొంక బాట 300 రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే దారని దీనిపై సమగ్ర విచారణ జరిపి డొంకబాట కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని తాసిల్దార్ శ్రీనివాసులను కోరారు.

# స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో సుదర్శన నరసింహ హవనం



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ముందుగా స్వామివారికి సుప్రభాత సేవను నిర్వహించి, స్వామివారికి నిత్య ఆరాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోవచనాలతో సువర్ణ వింధ్య తీర్థమును బంగారు బావి నుండి తీసుకవచిన్నారు. అనంతరం తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. 3500 పైన భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు సాగర్‌లో ప్రత్యేకంగా మెడికల్ వార్డు ఏర్పాటు



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : ఈనెల 12న మిస్‌వరల్డ్ కంటెస్టెంట్లు నాగార్జునసాగర్‌ని సందర్శిస్తున్న సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉండే విధంగా నాగార్జునసాగర్‌లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక మెడికల్ వార్డును ఏర్పాటు చేసినట్లుగా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు వైద్య విధాన పరిషత్ నలగొండ ఆసుపత్రి సూపర్డెంట్ మాతృనాయక్ ఉత్తర్వుల మేరకు స్థానిక కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఐదు పడకలతో అత్యవసర చికిత్స కోసం ప్రత్యేకమైన వార్డును ఏర్పాటు చేశామన్నారు. ఈ వార్డులో ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ మెడిసిన్స్‌తో పాటు, ఆక్సిజన్, మానిటర్స్ స్పెషలిస్ట్ డాక్టర్లతో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర అంబులెన్సులతోపాటు అన్ని గ్రూపులకు సంబంధించిన రక్త నిల్వలను కూడా ఏర్పాటు చేశామన్నారు.

# రైతులు ఎల్‌టీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

## - పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః రైతులు ఎల్‌టీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రాయినిగూడెం పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలోని సహకార సంఘంలో రుణం తీసుకున్న సైదారావుకు ఎల్‌టీ లోన్ చెక్కును చైర్మన్ సత్యనారాయణ అందచేశారు. కార్యక్రమంలో సంఘ సీఈవో కనకయ్య, కాటిరేవుల లక్ష్మయ్య, పాలెల్లి అంజయ్య, హరీష్, శ్రీను, రైతులు పాల్గొన్నారు.



# కీసర సంతోష్ రెడ్డి అధ్యక్షతన గ్రామ శాఖ అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక



మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎన్నికలో భాగంగా బుర్కచర్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా నెమ్మరబోయిన గోపి ఉపాధ్యక్షులు గా ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవి, యూత్ అధ్యక్షులు గా సిద్దార్థ మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నరు అనంతరం నూతన కమిటీ కీ అభినందనలు తెలుపుతూ శాలువతో సన్మానించి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసి పార్టీ గెలుపులో భాగస్వాముల కావాలని విన్నపించారు. అనంతరం నూతన గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బీసీ కులగనన - ఎస్సీ వర్గీకరణ చేసిన రాష్ట్ర ప్రభుత్వం మరియు రాహుల్ గాంధీకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ గ్రామశాఖ అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, సుశీలమ్మ, ఇంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి, భద్రయ్య, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.